సూర్య
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
బుధవారం31
జనవరి 2024
పేజీలు 8

# అదాని కృష్ణపట్నం పోర్టు కస్టమ్స్ సేవలకు అవార్డు

ముత్తుకూరు ,జనవరి 30( మేజర్ న్యూస్) : అదాని కృష్ణపట్నం పోర్టు అంతర్జాతీయ వాణి సేవలకు కస్టడీయల్ కేటగిరీలో అవార్డు,సర్టిఫికెట్ పొందినది. కస్టమ్స్ కమిషనర్ సిహెచ్ వెంకయ్య చౌదరి (ఐ ఆర్ ఎస్) కాకినాడలో నిర్వహించిన అంతర్జాతీయ కస్టమ్స్ దినోత్సవం లో భాగంగా అధాని కృష్ణపట్నం పోర్టు కస్టమ్స్ మేనేజర్ భాను ప్రకాష్ కు అవార్డు తోపాటు సర్టిఫికెట్ను అందించడం జరిగింది. మంగళవారం అదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జి జె రావు మాట్లాడుతూ అదానికృష్ణ పట్నం పోర్టుకు అంతర్జాతీయ వాణిజ్య సేవలకు గుర్తించి అవార్డును అందించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ముఖ్యంగా ఖాతాదారులకు, కస్టమ్స్ ఉద్యోగుల ను ఈ సందర్భంగా అభినందించారు.




అదాని కృష్ణపట్నం పోర్ట్‌లో అధికృత ఆర్థిక ఆపరేటర్స్ సర్టిఫైడ్ పోర్టు మరియు అదనపు కమిషనర్ నేతృత్వంలో కస్టమ్స్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ఆదాని కృష్ణపట్నం పోర్టులో ఎలక్ట్రానిక్ డేటా ఇంటర్ చేంజ్ డేటా కలిగి ఉండడం వలన వేగంగా మరి త్వరితగతిన కస్టమ్స్ క్లియరెన్స్ తో పాటు త్వరితగతిన కంటైనర్ క్లియరెన్స్ పోర్టు కలిగి ఉందని ఇటువంటి సేవలను అందించడంలో అదాని కృష్ణ పట్నం పోర్ట్ ముందుంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ అవార్డు రావడం పట్ల ఆదాని కృష్ణపట్నం పోరుకు మరింత బాధ్యత పెరిగిందని ఆయన పేర్కొన్నారు. కస్టమ్స్ సేవలను మరింత వేగవంతంగా క్లియరెన్స్ చేసేందుకు ఆదాని కృష్ణపట్నం పోర్ట్ తమ వంతు కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# టీడీపీలో చేరిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఎల్సీ రమణారెడ్డి

- హైదరాబాద్‌లోని నారా చంద్రబాబు నాయుడు నివాసంలో చేరిక
- ఎల్సీ రమణారెడ్డికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన అధినేత చంద్రబాబు
- రానున్న ఎన్నికల నేపథ్యంలో కీలకంగా పావులు కదుపుతోన్న మాజీ మంత్రి నారాయణ



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** తెలుగుదేశంపార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎల్సీ రమణారెడ్డి తెలుగుదేశంపార్టీలో చేరారు. మాజీ మంత్రి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో ఆయన మంగళవారం హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసానికి చేరుకున్నారు.
ఈ సందర్భంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు మాజీ మంత్రి నారాయణతో కలిసి రమణారెడ్డి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం తన అభిప్రాయాన్ని

మిగతా 2లో

# చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశాం

- టీడీపీకి ఓటు వేసి మరలా అభివృద్ధిని పరుగులు పెట్టించండి.
- షేక్. అబ్దుల్ అజీజ్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు.



**నెల్లూరు,మేజర్‌న్యూస్:**నెల్లూరు నగర నియోజకవర్గం 43 వ డివిజన్లోని కుండల దర్గా వీధి లో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ బాబు షూరిటీ - భవిష్య త్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేసి నారాయణ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశామని, రాబోవు ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి అభివృద్ధిని మరలా పరుగులు పెట్టించాలని అన్నారు. టీడీపీ అధికారంలోకి రాగనే పేద ప్రజల సొంత ఇంటి కలను నెరవేరుస్తామని, ప్రతిష్టాత్మకంగా నిర్మించిన టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు అందజేస్తామని అన్నారు. వైసీపీ పాలనలో పేద ప్రజల బతుకులు ఛిద్రమయ్యాయని టిడిపి అధికారంలోకి వస్తే వారి బతుకులు మారుతాయ ని, ఆంక్షలు లేని సంక్షేమాన్ని అమలు చేసి ప్రతి పేదవాడి కి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజా నాయుడు, జాఫర్ షరీఫ్, హయాత్ బాబా, శ్రీదేవి, రబ్బానీ, ముజాహిద్, హఫీజ్, అన్వర్, ఫరూఖ్, గోరా, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమానికి జగనన్న పెద్దపీట

- జగనన్న మళ్ళీ సిఎంగా వస్తే మహిళాభ్యుదయబాట
- ప్రతిపక్షాలనోట....అబద్ధాలమూట... - ఎమ్మెల్యే "మేకపాటి"



**ఆత్మకూరు, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో మహిళల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని, ఆయనను మళ్ళీ ముఖ్యమంత్రిని చేస్తే మహిళాభ్యుదయానికి బాట అని, ప్రతిపక్షాలనోట నిత్యం అబద్ధాలమూట అని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం వద్ద మెప్మా ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిలర్ చెరుకూరు కామాక్ష య్య నాయుడు అధ్యక్షతన నిర్వహించిన మహిళలకు ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అతిథిగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పాల్గొన్నారు. 3.58రోట్లరూపాయల చెక్కుల పంపిణీ అనంతరం విక్రమ్‌రెడ్డి ప్రసంగించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలుచేస్తున్న ఆసరా, చేయూత, విద్యాదీవెన, వసతిదీవెన, అమ్మఒడి, నాడునేడు తదితర సంక్షేమ పథకాలను ఆయన వివరిస్తూ ఈ సంక్షేమ ఫలాలు అందరికీ అందాయా అని అడిగి చేతులెత్తిం చారు. రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనేక పథకాలు వినూత్నంగా రూపొందించి అమలు చేశారన్నారు. మంచిపనులు చేస్తున్న జగనన్న ను ఇంటికిపొమ్మంటున్న వారినే ఇళ్ళకు సాగనంపాలని ఆయన కోరారు.
గత ప్రభుత్వం అమరావతి రాజధాని పేరుతో రియల్‌ఎస్టేట్ వ్యాపారాలు సాగించారని, ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయలేదని, అందుకే 2019లో జగన్మోహన్‌రెడ్డిని ప్రజలు గెలిపించి ముఖ్యమంత్రిని చేశారని ఆయన పేర్కొన్నారు. 2019 నుండి 2014వరకు జగనన్న అనేక సంస్కరణలు తెచ్చి ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా పాలన అందుబాటులోకి తెచ్చారని, విద్య, వైద్యరంగాల్లో అనూహ్య మార్పులతో

మిగతా 2లో

# ఎమ్మెల్యే మేకపాటికి ఘనస్వాగతం





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం స్వయంసహాయకసంఘాల మహిళలకు ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి అతిధిగా పాల్గొనేందుకు విచ్చేసిన శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డికి ఘనస్వాగతం లభించింది. మహిళలు పెద్దసంఖ్యలో హాజరై పూలుచల్లుతూ స్వాగతం పలికారు. మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డిని శాలువా, పుష్పగుచ్ఛంలతో ఘనంగా సన్మానించి ఘనస్వాగతం పలికారు. మెప్మా అధికారులు, మున్సిపల్ అధికారులు, వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కౌన్సిలర్లు పలువురు ఎమ్మెల్యేను శాలువాలు, పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈసందర్భంగా గాంధీవర్ధంతి కావడంతో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి గాంధీచిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే కేక్‌కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం గ్రూప్2ఉద్యోగాలకు సిద్ధంకావాలని ఆసక్తికలవారందరికీ ప్రత్యేకంగా స్వంతంగా తయారుచేయించిన మెటీరియల్‌ను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు, మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మెన్లు, కౌన్సిలర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# "అపుస్మా" టాలెంట్‌టెస్ట్ ప్రోత్సాహకరం,ప్రయోజనకరం









**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో గత ఎనిమిదేళ్ళుగా క్రమం తప్పకుండా ఆంధ్రప్రదేశ్ ఎన్‌ఎయిడెడ్ స్కూల్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (అపుస్మా) ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న టాలెంట్‌టెస్ట్ ఎంతో ప్రోత్సాహకరమని, బహుళప్రయోజనకరమని ఆత్మకూరు మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్తానిక ఎస్‌ఎస్‌వి జూనియర్ కాలేజి ఆవరణలో అపుస్మా ఆధ్వర్యంలో మనోహర్‌రెడ్డిమెమోరియల్ టాలెంట్ సెర్స్ పరిక్ష నిర్వహించారు. ఈపరిక్షకు 13పాఠశాలలకు చెందిన 69మంది విద్యార్థులు హాజరుకాగా వారిలో ప్రతిభ చూపిన ప్రధమ,ద్వితి,తృతియ స్థాయి విద్యార్థులను ఎంపికచేసి బహుమతీప్రధానం గావించారు. ఏఎస్‌పేట ఠాగూర్ పాఠశాలకు చెందిన కె.మోహన్‌నరేంద్ర 120కుగాను 114మార్కులు సాధించి ప్రధమస్థానంలో నిలువగా ఆ విద్యార్థికి 3వేల రూపాయల నగదు బహుమతి, షీల్డ్‌మెడల్‌ను అతిధులచేతులమీదుగా అందజేశారు. సంగం వికాస్‌పాఠశాల విద్యార్థి సి.హెచ్.వంశీ 120కుగాను 109మార్కులు సాధించి ద్వితియస్థానంలో నిలువగా 2వేలరూపాయల నగదు, షీల్డ్‌మెడల్‌ను అతిథులు బహూకరించారు. చేజర్ల లుంబినీ పాఠశాలకు చెందిన కె.కృష్ణకౌసిక్ అనే విద్యార్థి 120కుగాను 104మార్కులు సాధించి తృతియస్థానంలో నిలువగా 1000రూపాయల నగదు, షీల్డ్‌మెడల్‌ను అతిధులుచేతులమీదుగా అందజేశారు. అపుస్మా నియోజకవర్గ అధ్యక్షుడు జి.ప్రభాకరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అతిధులు ప్రసంగించారు. ఎంపిపి వేణుగోపాల్‌రెడ్డి ప్రసంగిస్తూ విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం వారికి ప్రోత్సాహకరంగా ఉంటుందని, పోటీతత్వం పెరుగుతుందని, రాబోవు పరిక్షలకు ఉపయోగపడుతుందని, వారిలో సృజనాత్మకతను వెలికితీసినట్లుగా ఉంటుందన్నారు. ఎనిమిదేళ్ళుగా ఈపరిక్ష నిర్వహిస్తున్న అపుస్మాను ఆయన అభినందించారు. స్థానిక సిఐ జి.వేణు ప్రసంగిస్తూ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేలా టాలెంట్ టెస్ట్ నిర్వహించడం శ్లాఘనీయమని ఆయన అపుస్మా ప్రతినిధులందరికీ కొనియాడారు.

**సంగం వికాస్‌కు మూడు ర్యాంకులు**

ఈటాలెంట్‌టెస్ట్‌లో పాల్గొన్న సంగం వికాస్ ఉన్నతపాఠశాలకు చెందిన విద్యార్థుల్లో ముగ్గురు తొలిపదిలోపు ర్యాంకులు సాధించారు. రెండవ ర్యాంకును సి.హెచ్.వంశీ, 8వర్యాంకును పి.శ్రావణ్, 9వర్యాంకును జి.జాహ్నవిలు కైవసం చేసుకున్నారు. ఆ విద్యార్థులను వికాస్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయబృందం అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక మోటర్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు, ఎంయివో1షేక్ నజీర్‌బాషా, ఎంయివో2 చలపతి తదితరులు ప్రసంగించారు. ఎస్‌ఎస్‌వి జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ అశోక్, అపుస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సి.హెచ్.వి.రమణారెడ్డి, రాష్ట్ర సంయుక్తకార్యదర్శి ఈగా భాస్కరరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.రామ్మోహన్‌రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ కార్యదర్శి రమే0ష్, కోశాధికారి కోటేశ్వరరెడ్డి, జిల్లా కార్యవర్గసభ్యులు టి.సి.వి.సుబ్బయ్య, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమానికి

# జగనన్న పెద్దపీట





ప్రయోజనం కల్పించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రతిపక్షనేతలు చంద్రబాబునాయుడు, లోకేష్‌లు సాధ్యంకాని అనేక హామీలిస్తున్నారని, కానీ మంచిచేసే నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అని ప్రజలకు అర్ధమయిందని ఆయన పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో 175కు175 స్థానాలు తమ వైసిపి కైవసం చేసుకుంటుందని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి కానుకగా ఇవ్వాలని, రానున్న ఎన్నికల్లో మహిళలంతా జగనన్న విజయంకోసం సారధ్యం వహించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్,వైస్‌చైర్మెన్, జెసిఎస్ కన్వీనర్, పలువురు నాయకులు, కౌన్సిలర్లు, తదితరులు ప్రసంగించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్లు డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, షేక్ సర్దార్, ఆత్మకూరు మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య,ఆత్మకూరు మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా మెప్మా ప్రాజెక్ట్‌డైరెక్టర్ రవీంద్ర, కమీషనర్ బి.నాగేశ్వరరావు,మెప్మా సిఎంఎం వి.అంకయ్య, సివో జి.మాధవి, కౌన్సిలర్లు కొప్పోలు రమాదేవి, పొడమేకల పెంచలయ్య యాదవ్, షేక్ మహబూబ్‌బాషా, తుమ్మల త్రివేణి, నోటి విజయజ్యోతి, పుచ్చలపల్లి రాధిక, టి,తిరుపతమ్మ, సయ్యద్ నౌషాద్‌బేగమ్, దగ్గుమాటి శివకోటారెడ్డి, సూరా భాస్కరరెడ్డి (వైసిపిరెబల్),ధరణిఫెర్రో అల్లాయ్స్ ఫ్యాక్టరి ఎండి వేమన బాలాజీ, జిల్లా వైసిపి యువజనవిభాగం ప్రధాన కార్యదర్శి నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు ఇందూరు వెంకటరమణారెడ్డి, సయ్యద్ జమీర్‌బాషా, పర్వీన్, కేతా రవీంద్రారెడ్డి, కొప్పోలు చిన్నపురెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, కొప్పోలు వెంకటేశ్వర్లు, కలామ్, రహీమ్, మున్సిపల్ ఏయి జూపల్లి ప్రసాద్, ఆర్‌ఏ సయ్యద్ ఖాసిమ్, పట్టణసమాఖ్య ఆర్‌పిలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, పలువురు వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన ఎమ్మెల్సీ

# అభ్యర్థి ఎల్సీ రమణారెడ్డి

తెలియజేసి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన ఎల్సీ రమణారెడ్డికి చంద్రబాబు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో కీలకంగా పావులు కదుపుతోన్న మాజీ మంత్రి నారాయణను చంద్రబాబు అభినందించారు. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి ఎల్సీ రమణారెడ్డి మాట్లాడుతూ మూడు జిల్లాల్లో టీడీపీ మరింత బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. రానున్న ఎన్నికల్లో పసుపు జెండా ఎగురవేసి నారా చంద్రబాబునాయుడిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేయడమే తన లక్ష్యమని అందుకోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. త్వరలో మరిన్ని చేరికలు ఉంటాయని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే పార్టీలో చేరిన రమణారెడ్డిని అధినేత చంద్రబాబునాయుడు, మాజీ మంత్రి పొంగూరు నారాయణ అభినందించారు. ఎల్సీ రమణారెడ్డి టీడీపీలో చేరడంతో ఆయన అభిమానులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, బంధువులు హర్షం వ్యక్తం చేశారు.

## సాటి మెకానిక్ ను ఆదుకున్న మెకానిక్ సోదరులు



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీకి చెందిన బైక్ మెకానిక్ మహమ్మద్ రఫీ తన విధులు నిర్వహించుకొని స్వగ్రామానికి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్రమైన గాయాలైన విషయం తెలిసిందే కాగా ఆయన చికిత్స నిమిత్తం వింజమూరులోని తోటి మెకానికులు షేక్ రసూల్ షేక్ బుడ్డా తన సోదర మెకానిక్ లో సహాయంతో సుమారు 30 వేల రూపాయలను వసూలు చేసి రఫీకి అందజేశారు ఈ విధంగా తోటి మెకానిక్ ను ఆదుకునే ఉదారత గుణాన్ని చాటుకున్నారు ఉడతా భక్తిగా ఈ చిరు సహాయాన్ని ఆయనకు అందజేస్తే కొంతవరకైనా సహాయపడుతుందని ఉద్దేశంతో ఈ పని చేశామని వారు తెలిపారు

## బీసీ కాలనీ పాఠశాలలో బోరు ఏర్పాటు



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీలో ఉన్న పాఠశాలలో బోరు ఏర్పాటు చేశారు ఎంపీపీ ఐ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సర్పంచి ఎన్ సుజనా వివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఈ బోరును ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన మండల పరిషత్ సమావేశంలో ఎంపీపీ సూచించిన విధంగా రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు త్రాగునీటి సరఫరా లో అంతరాయం కలగకుండా ఉండే విధంగా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ బోరు ఏర్పాటు చేశారన్నారు అంతేకాకుండా త్రాగునీటికి విద్యార్థులు ఇబ్బంది పడకుండా ఉండాలని లక్ష్యంతో ముందుగానే బోరు ఏర్పాటు చేసి వేసవి బెడద లేకుండా చేస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కల్పన ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కే వరప్రసాద్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి నాయకులు బి జయంత్ రెడ్డి జూపల్లి రాజారావు భోజనపు గోపి శేషయ్య వార్డు సభ్యులు బాలయ్య ఎన్ రాయుడు స్థానికులు ఉన్నారు

## అక్రమ మైనింగ్ అడ్డుకున్న గ్రామస్తులు

**గూడూరు, మేజర్‌న్యూస్** గూడూరు మండల పరిధిలోని మేగనూరు గ్రామం వద్ద అక్రమ మైనింగ్‌ను గ్రామస్తులు అడ్డకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. కొద్ది రోజులుగా మేగనూరు గ్రామంలో ప్రభుత్వ. పరంబోకు మూభుల్లో అక్రమ మైనింగః జోరుగా సాగుతోంది. దీనిపై గ్రామస్తులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎటువంటి చర్యలు తీసుకోక పోవడంతో మైనింగ్ చేస్తున్న భూముల్లో యంత్రాలను అడ్డుకుని పనులు నిలిపి వేశారు. దీంతో ఉత్రిక్తత నెలకొనడంతో రూరల్ ఎస్ మనోజ్‌కుమార్ ఆద్వర్యంలో సిబ్బంది అక్కడకు చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు. అనుమతులు లేకుండా తవ్వకాలు జరిపితే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# అసత్య ప్రచారాలు నమ్మొద్దు - ఈవో హుస్సేన్



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ వారి దర్గా లో గత 11 నెలల నుండి పాలన వ్యవహారాలు చూస్తున్న రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ పై దర్గా అంటే గిట్టని కొందరు వ్యక్తులు అసత్య ప్రచారాలు చేస్తూ వీడియోలు పంపుతున్నారని వాటిని భక్తులు ఎవరు నమ్మవద్దని దర్గా ఈవో షేక్ మొహమ్మద్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు గత 11 నెలలుగా దర్గా పాలన వ్యవహారాలు చూస్తున్న వక్ఫ్ బోర్డ్ దర్గాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ దర్గా రాబడిని పెంచుతూ అభివృద్ధి వైపు వెళ్తుండడంతో కొందరు జీర్ణించుకోలేక జరగనివి జరిగినట్టు లేనిపోని అభియోగాలు మోపుతూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఇది ఏ మాత్రం పద్ధతి కాదన్నారు అసత్య ప్రచారాలు చేసేవారు ఇప్పటికైనా మానుకోవాలని లేనిపక్షంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ఆదేశాలతో అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు భక్తులు తమకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన దర్గా ఈవోను సంప్రదించాలన్నారు అలాగే భక్తులు గ్రామస్తులు దర్గా అభివృద్ధికి వక్ఫ్ బోర్డు వారిని సహకరించాలన్నారు దర్గా అభివృద్ధి కొరకు గ్రామస్తులు భక్తులు ఎలాంటి సలహాలు సూచనలు అందించిన వాటిని స్వీకరిస్తామని ఈవో తెలిపారు

# అన్నలు గన్న అమ్మ అంజనమ్మ జన్మదిన : జన సైనికులు



**నెల్లూరు మేజర్ న్యూస్** మెగాస్టార్ చిరంజీవి కి భారతదేశంలో అత్యున్నత రెండవ పురస్కారం పద్మ విభూషణ్ వచ్చిన సందర్భంగా క్యాన్సర్ తో బాధపడుతున్న అరిగేల సాయి అనే చిన్నారికి ప్రకటించిన 25 వేల రూపాయలు చెక్కును వారి గార్డియన్స్ కి అందించడం జరిగింది.కేన్సర్ తో బాధపడుతున్న చిన్నారికి చేస్తున్న ఆర్థిక సహాయం ఒక మంచి రోజు చేయాలని నిర్ణయంతో అంజమ్మ జన్మదినం రోజున చేయడం జరిగింది అని తెలిపారు అనంతరం కేక్ కట్ చేసి సమాజానికి ఉపయోగపడే సోదరుల కన్నా అంజనమ్మను దేవుడు చల్లగా చూడాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో కాప్రాక్స్ అడ్మిన్ పసుపర్తి కిషోర్,గాదిరాజు అశోక్,భూపతి రాఘవన్న, బొట్టు బాబన్న,భీమవరం శివ,మాలే పవన్,గంగిశెట్టి వరుణ్, భావిశెట్టి కిషోర్,సిరి శీనయ్య, గునుకుల కిషోర్,ఏటూరి రవికుమార్,ప్రసాద్, కృష్ణవేణి,హసీనా,రేణుక, ప్రశాంత్ గౌడ్,హేమచంద్ర యాదవ్, వర్షన్, షాజహన్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు

# గూడూరు కమిషనర్‌గా వెంకటేశ్వర్లు

**గూడూరు, మేజర్‌న్యూస్** గూడూరు పురపాలక సంఘం కమిషనర్‌గా పిడుగురాళ్ల పురపాలక సంఘం కమిషనర్ వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల నియమావళి అనుసరించి సాగుతున్న బదిలీల్లో భాగంగా గూడూరు కమిషనర్ బదిలీకాగ ఆయన స్థానంలో వెంకటేశ్వర్లు విధుల్లో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఛైర్మెన్ పొణక దేవసేనమ్మను కలిసి సత్కరించారు. గూడూరు పురపాలక సంఘంలో మేరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.



# జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహా పురుషుడికి జనసేన పార్టీ తరపున నివాళులు



**నెల్లూరు మేజర్ న్యూస్** అర్పించిన జనసేన ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ వారు మాట్లాడుతూ స్వాతంత్రాన్ని, మహాత్మా గాంధీ ని వేరువేరుగా చూడలేం అంతర్జాతీయ సైంటిస్ట్ ఐన్స్టీన్ చెప్పినట్లుగా ఇటువంటి వ్యక్తి కూడా రక్త మాంసాల్లో భూమ్మీద బ్రతికి ఉండేవాడా అని, భావితరాల వారు ఆలోచించే ఆదర్శంగా అంటుంది వారి జీవిత చరిత్ర వారి సత్యాగ్రహాలు పోరాటాలు జాతి మనుగడికి ఆదర్శనీయం నేడు వైఎస్ఆర్సిపి ఆవలంబిస్తున్న విధానాలు చూస్తుంటే భావ ప్రకటన హక్కు ఉంది కదా అని ప్రతిపక్షాల నాయకులు చిత్రపటం ఏర్పాటు చేసి బాక్సింగ్ గ్లోవ్స్ తో కొట్టించే జగన్మోహన్ రెడ్డి అనుచరులకు మేము కూడా రోడ్డుపై మీ నాయకుని బొమ్మ వేసి 420 సంఖ్యను రాసి ప్రజల కాళ్ళతో తొక్కించగలం ఇది మా నాయకుడు పవన్ కళ్యాణ్ మాకు నేర్పలేదని హెచ్చరిస్తూ ఒకపక్క సర్పంచులు నిధులు గ్రామ నిధులు కాజేస్తున్నారని తమకున్న అధికారాలను దుర్వినియోగం చేస్తున్నారని దాదాపుగా 6800 కోట్ల రూపాయల గ్రామ నిధులను సర్పంచుల ప్రమేయం లేకుండా నిధులు సంక్షేమ పథకాలు ఏ విధంగా ఉపయోగిస్తున్నారని ఈ రోజు నుంచి నిరాహార దీక్షలు చేస్తున్న సంగతిని గుర్తు చేస్తూ ఎంతో సమయం ఈ ప్రభుత్వం కుప్ప కూలిపోవడానికి లేదు. నియంతృత్వ ప్రభుత్వాన్ని ప్రజలందరూ కూడా తరిమి కొట్టాల్సిందిగా పిలుపునిచ్చారు అనంతరం ఈ పదహారు డిమాండ్లు సర్పంచ్ల సమస్యల కావు.. ఇవి మా గ్రామాల ప్రజల సమస్యలు అంటూ గాంధీ బొమ్మ వద్ద నిరసన తెలియజేస్తున్న ఆంధ్రప్రదేశ్ సర్పంచ్ ల సంఘం నిరాహార దీక్షకు మద్దతు తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, అల్లూరు మండల ప్రెసిడెంట్ కార్తిక్ శర్మ, కాప్ రాక్స్ సిటీ ఇంచార్జ్ శివ భీమవరం, హేమచంద్ర యాదవ్ పాల్గొన్నార ప్రశాంత్ గౌడ్, శ్రీను, వర్షన్, కేశవ,సరవణ తదితరులు పాల్గొన్నారు

# గాంధీ మహాత్మునికి ఘన నివాళులు



**చేజర్ల, మేజర్ న్యూస్:** గాంధీజీ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రమైన చేజర్ల బస్టాండ్ సెంటర్లోని గాంధీజీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పువ్వాడీ శ్రీనివాసరావు, దేవత సుబ్బారావు, ఆరవ వార్డు సభ్యులు కృష్ణం చిన్న హజారత్ బాబు అద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయ భాస్కర్ రెడ్డి విచ్చేసి గాంధీ గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగినది. ఎంపీపీ తూమాటి మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాటంలో శాంతియుత, అహింస మార్గాలను ఎంచుకొని స్వతంత్రాన్ని సాధించి పెట్టడంలో మహాత్మా గాంధీ ప్రపంచ దేశాల నుండి ప్రశంసలు అందుకున్నారని, గాడ్సే చేతిలో ఆయన చనిపోవడం చాలా బాధాకరమని భారతదేశం అంతటా 1948 జనవరి 30న శోక సంద్రంలో మునిగిపోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సుధాకర్, అమరా జనార్ధనరావు, కూరపాటి కృష్ణారెడ్డి, ఏ.ప్రభాకర్ రావు, సురేంద్ర, ప్రసాద్, లక్ష్మణ్, హరికృష్ణ, నాగేశ్వరరావు, సత్య, శేషయ్య నాయుడు, జనార్ధన్ నాయుడు పాల్గొని ఆ మహాత్ముని స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించడం జరిగినది.

# బంగారం కోసం వృద్ధురాలు హత్య..



**సంగం.మేజర్ న్యూస్.** తలుపూరుపాడుకు చెందిన మస్తాన్ బి నిద్రపోతుండగా బంగారు కోసం ముఖం పైన దిండుతో నొక్కి గొంతు నులిమి అతి దారుణంగా హత్య చేసిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం ముద్దురాలు మస్తాన్ బి బయటకు రాకపోవడంతో కుకింగ్ సభ్యులు ఇంట్లోకి వెళ్లి చూసేసరికి మస్తాన్ బి క్రింద పడి మృతి చెందింది. ఈ విషయం కుటుంబ సభ్యులు ఆలస్యంగా తెలుసుకున్నారు. సంగం మండలం తలుపూరు పాడు గ్రామంలో మస్తాన్, మస్తాన్ బి అనే వృద్ధ దంపతులునివసిస్తున్నారు. వృద్ధుల వద్ద బంగారు నగలు ఉన్నాయని తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన ఆన్సర్ అనే వ్యక్తి ఎలాగైనా వాటిని కొట్టేయాలని పథకం పన్నాడు. శనివారం రాత్రి మస్తాన్ కు పూటుగా మద్యం తాగించాడు. తరువాత అన్సర్ ఇంట్లోకి వెళ్లి మస్తాన్ బి నిద్రపోతుండగా ముఖం పైన దిండు తో నొక్కిగొంతు నులిమి అతి దారుణంగా హత్య చేసి నగలు మొత్తం ఎత్తుకెళ్లిపోయాడు. ఈ ఘటన శనివారం జరిగింది. ఆదివారం మధ్యాహ్నం అయిన వృద్ధురాలు మస్తాన్ బి బయటకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఇంట్లోకి వెళ్లి చూసేసరికి మస్తాన్ బి కిందపడి మృతి చెంది ఉంది. దీంతో వృద్ధురాలు మస్తాన్ బి ది సాధారణ మరణం అనుకొని కుటుంబ సభ్యులు ఆదివారం అంతిమ సంస్కారాలు నిర్వహించారు. మంగళవారం కుటుంబ సభ్యులకు అన్సర్ పైన అనుమానం రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టి కేసు నమోదు చేసి దర్యాప్తుచేపట్టారు .నిందితుడు పరారీలో ఉన్నాడు.

# సాధారణ సర్వసభ్య సమావేశం..



### ఎంపీపీ పద్మావతమ్మ..

**సంగం.మేజర్ న్యూస్.** సంగం ఎంపీడీవో కార్యాలయం లో ఎంపిపి పద్మావతమ్మ అధ్యక్షతన ఎంపీడీఓ గోపి సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్పంచ్ లు,ఎంపిటిసి,అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలో జరిగిన అభివృద్ధి పై అధికారులు శాఖల వారీగా వివరించారు. పలువురు సర్పంచ్ లు,ఎంపిటిసి లు తమ గ్రామ పరిధి లో ఉన్న సమస్యల గురించి అధికారుల దృష్టికితీసుకెళ్లారు. సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ నాగరాజు, వైసీపీ నాయకులు రఘునాథ్ రెడ్డి,అధికారులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ల నిరసన దీక్ష.

### రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ల డిమాండ్ లను తక్షణమే పరిష్కరించాలి. సర్పంచ్ ల ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు శివ కుమార్.

**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్లో సర్పంచ్ లు నిరసన దీక్ష చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సర్పంచుల డిమాండ్లను పరిష్కరించాలని సర్పంచ్ అధ్యక్షులు శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ రూ.8629.79 కోట్ల రూపాయలను తక్షణమే గ్రామ పంచాయతీలకు జమ చేయవలసిందిగా తెలిపారు. గ్రామ వాలంటీర్లను, గ్రామ సచివాలయాలను గ్రామపంచాయతీలలో విలీనం చేసి సర్పంచుల ఆధ్వర్యంలోనే అన్ని రకాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. 3000 రూపాయలు ఉన్న సర్పంచ్ వేతనాలను 15 వేల వరకు పెంచాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటింటికి




త్రాగునీటి కుళాయి పథకం అయినా జల్ జీవన్ మిషను రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులు కేటాయించి వెంటనే పథకం పనులు అన్ని గ్రామాల్లో ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ సెక్రెటరీ నాగేందర్ రెడ్డి, గోబి రెడ్డి వెంకట్, దినేష్, వెంకటేశ్వర నాయుడు, పావని, కవిత తదితరులు పాల్గొన్నారు.

# బీసీల అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం..... బడుగుల నాయకుల ఏకాభిప్రాయం
## బీసీలను దగా చేసిన వైకాపా..... కురుగొండ్ల రామకృష్ణ



**డక్కిలి మేజర్ న్యూస్ :** డక్కిలి మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన బీసీ జయహొ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో మండలంలోని బీసీ నాయకులు హాజరయ్యారు, ముఖ్య అతిథిగా వెంకటగిరి మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఇచ్చేశారు. ఈ సందర్భంగా పలువురు బిసి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కుల సంఘ నాయకులు మాట్లాడుతూ బీసీలకు పాలనలో ప్రాతినిథ్యం అభివృద్ధి సంక్షేమం తెలుగుదేశం పార్టీ లోనే జరిగిందని వైకాపా జగన్మోహన్ రెడ్డి బడుగులను దగా చేశారని మా ఓటు మా మద్దతు తెలుగుదేశంకు ఉంటుందన్నారు. మాజీ జెడ్పిటిసి ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం బీసీలకు చేసింది ఏమి లేదని వారి అభివృద్ధికి కట్టుబడిన పార్టీ టిడిపి మాత్రమే అన్నారు. కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం బీసీలు బ్యాక్ బోన్ అంటూనే వారి నడ్డి విడిచారని ఆదరణ పథకాన్ని అటకెక్కిచ్చారని, బీసీ ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ నిధులను పక్కదారి పట్టించి వారిని అడుక్కు తినే వారిగా చేశారని జగన్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోవు ఎన్నికలలో తెలుగుదేశం ప్రభుత్వానికి ప్రతి ఒక బీసీ సోదరులు మద్దతుగా నిలబడి తనకు ఓటు వేయాలని మీకోసం టిడిపి ప్రభుత్వం నేను అన్ని విధాలుగా ముందుంటుందని హామీ ఇచ్చారు. తిరుపతి జిల్లా బిసి సంఘం అధ్యక్షులు సదాశివం, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి మునస్వామి లు మాట్లాడుతూ ప్రతి ఒక బిసి సోదరులు టిడిపి గెలుపు కోసం సైనికుడిలా పనిచేయాలని ఒక బాధ్యతగా రాబోయే ఎన్నికలలో టిడిపికి అండగా నిలబడాల్సిన పరిస్థితి ఉందన్నారు. వెంకటగిరి జనసేన ఇన్చార్జి గూడూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, ప్రజలను మోసం చేసిందని పాలన గాడి తప్పిందన్నారు. రాబోవు ఎన్నికలలో మండలంలోని జనసేన కార్యకర్తలు అభిమానులు తెలుగుదేశం జనసేన గెలుపు కోసం కృషి చేయాలన్నారు. బీసీ సోదరులు తమ కానుకగా కురుగొండ్ల రామకృష్ణకు రెండు పొట్టేలు పిల్లను బహుకరించారు. మండలంలోని పలువురు బీసీ నాయకులను శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పోలం రెడ్డి కోటేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు చె లికం భాస్కర్ రెడ్డి,జి వెంకటాద్రి, టిడిపి మండల కార్యదర్శి కుమార్ యాదవ్, గెరిటీ చెంచయ్య యాదవ్,బుధవారపు అంకయ్య, డక్కిలి మండల బీసీ సెల్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం ,మేరీగా రామయ్య, పొట్ట మునయ్య ,సుర్తని విజయ్, కోటయ్య, నీలకంఠమూర్తి, గోవర్ధన్, తిరుపతి జిల్లా ఎసి సెల్ ఉపాధ్యక్షులు మచ్చల వేణుగోపాల్,దందోలు పెంచల రెడ్డి, అంకుపల్లి చిరంజీవి , మరియు టిడిపి నాయకులు,జనసేన నాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ సమావేశం

**నెల్లూరు,మేజర్న్యూస్:** 2024 వ సంవత్సరానికి సంబంధించిన నెల్లూరు సిటీ-117 నియోజకవర్గం ఓటర్ల జాబితా లోని అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., సమావేశాన్ని నిర్వహించారు. నగరపాలకసంస్థ కార్యాలయంలో కమిషనర్ అధ్యక్షతన ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మంగళవారం జరిగిన ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు దేవీ కుమారి, నిర్మలానంద బాబా పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయం ప్రయోజనకరం, లాభదాయకం

**-జిల్లా అధికారులు**







**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయం అన్నివిదాలా ప్రయోజనకరమని, రైతులకు లాభదాయకమని ప్రకృతివ్యవసాయ జిల్లా అధికారులు పేర్కొన్నారు. జిల్లా అధికారుల బృందం ఆత్మకూరు మండలం కరటంపాడులో పర్యటించారు. ఏటిఎం మాడల్‌లో రైతులు నిరంతర ఆదాయం పొందేలా కూరగాయల సాగు గురించి వారు అవగాహన కల్పించడంతోపాటు కొందరు రైతులతో నాటించారు. కొద్దిపాటి నీటివసతితో 20సెంట్ల పొలంలో నాలుగు అడుగుల వెడల్పు, ఒక అడుగులోతు బెడ్లు తయారు చేసి 20రకాల పంటలు, దుంపజాతి అయిన క్యారెట్,బీట్‌రోట్,ముల్లంగి, ఉల్లి, బెండ, గోరుచిక్కుడు, టమోటా, వంగ, మిర్చి, ఆకుకూరలు తీగజాతి బీర,సొర,కాకర, దోస, క్యాబేజి, బంతి, ఆముదం, మొక్కజొన్న, కంది, ఆవాలు తదితర పంటలు సాగుచేసి ఆదాయం పొందవచ్చని జిల్లా అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. జిల్లా ప్రకృతివ్యవసాయ సాంకేతిక సమన్వయకర్త రవిచంద్రప్రసాద్, ఎన్‌ఎఫ్‌ఏ చంద్ర లు మాట్లాడుతూ రైతులు ఈవిధానంలో సాగుచేస్తే మంచి ఆదాయం లభిస్తుందన్నారు. అనంతపురం జిల్లా నుండి విచ్చేసిన ఏఎంఎంటిఎస్ సురేంద్రరెడ్డి కరటంపాడులోని చెత్తనుండి సంపదతయారీ కేంద్రం వద్ద ప్రకృతి వ్యసాయసిబ్బంది ద్వారా బీజామృతంతో శుద్ధి చేసిన విత్తనాలను ఏటిఎం మాడల్‌లో వేయించారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానంతో రైతులకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు లభిస్తాయని, తక్కువ వ్యయంతో ఎక్కువ ఆదాయం వస్తుందని, కూరగాయలు, ఆకుకూరలు తదితరాల సాగుతో నిరంతర ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రకృతివ్యవసాయ స్థానిక సిబ్బంది పుట్టుబోయిన సుబ్బరాయుడు, కాశీవీరనారాయణ, పద్మ, శ్రీనివాసులు, ప్రసాద్, దొరసానమ్మ, ఎల్‌శ్రీలు, ఐబిఐ సిఆర్‌పిలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరుకు దక్కిన ప్రాధాన్యతా పదవులు























**8దపాలు ఎం.పి పదవి**

**-ఒకదపా జెడ్పిచైర్మెన్ పదవి**

**-రెండుదపాలు శాసనమండలి**

**-11దపాలు స్థానికులకు ఎమ్మెల్యేపదవి**

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన పలువురికి ప్రాధాన్యతా పదవులు లబించడం ప్రత్యేకతగా ఉండగా ఈ నియోజకవర్గానికి చెందిన నాయకుడు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేగా కూడా ప్రాతినిధ్యం వహిస్తుండడం విశేషం. అనాదిగా పరిశీలిస్తే దాదాపు 18 దపాలు పార్లమెంటు ఎన్నికలు,ఉపఎన్నికలు జరుగగా 7దపాలు ఈనియోజకవర్గానికి చెందిన వారే ఎంపిలుగా ఎన్నికయ్యారు. ఇదే నియోజకవర్గానికి చెందిన నేతకు జిల్లా పరిషత్ చైర్మెన్ పదవి దక్కింది. ఇద్దరికి శాసనమండలి పదవులు కూడా దక్కాయి. 1952 నుండి 17దపాలు శాసనసభ ఎన్నికలు జరుగగా 11దపాలుగా స్థానికులకు ఎమ్మెల్యే పదవులు దక్కాయి. ఆత్మకూరు నియోజకవర్గంలోని అనంతసాగరం మండలం ఇసుకపల్లి(శంకర్‌నగరం)కి చెందిన దొడ్డవరపు కామాక్షయ్య 1971, 1977, 1980ల్లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించి పార్లమెంటు సభ్యులయ్యారు. 1999లో కామాక్షయ్య కుమార్తె డాక్టర్ ఉక్కాల రాజేశ్వరమ్మ తెలుగుదేశం తరపున పోటీచేసి విజయం సాధించి ఎంపి అయ్యారు. 2009, 2012, 2014లో ఆత్మకూరు నియోజకవర్గం మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లికి చెందిన సీనియర్ నాయకులు మేకపాటి రాజ మోహన్‌రెడ్డి కాంగ్రెస్, వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీల తరపున పోటీచేసి విజయం సాధించి ఎంపిఅయ్యారు. గతంలో నరసారావుపేట ఎంపిగా కూడా ఎన్నికయ్యారు. ఆయన కుమారుడు మేకపాటి గౌతంరెడ్డి 2014లో రాజకీయరంగప్రవేశం చేసి ఆత్మకూరు ఎమ్మెల్యేగా వైసిపి అభ్యర్థిగా పోటీచేసి అఖంఢవిజయం సాధించగా 2019లో మళ్ళీ ఆయన వైసిపి అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించి రాష్ట్ర ఐటి,పరిశ్రమలు,వాణిజ్యశాఖల మంత్రిగా కొనసాగారు. ఆయన అకాలమృతితో ఇటీవల ఉప ఎన్నికలు జరుగగా ఆయన సోదరుడు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు. కాగా ఆత్మకూరు పట్టణానికి చెందిన బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి ఒక దపా శాసనమండలి సభ్యులుగా విజయం సాధించి ఐదేళ్ళ ఎగువసభలో ప్రాతినిధ్యం వహించారు. ఆయన 2014లో ఆత్మకూరు మండల జిల్లాప్రాదేశికనియోజకవర్గంనుండి వైసిపి అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించి జిల్లాపరిషత్ చైర్మెన్ పదవిని కూడా కైవసం చేసుకున్నారు. ఆయన తండ్రి డాక్టర్ బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి ఈనియోజకవర్గంలో 3దపాలు ఎమ్మెల్యేగా కాంగ్రెస్ తరపున ప్రాతినిధ్యం వహించగా ఆయన సోదరుడు డాక్టర్ బొమ్మిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి ఆత్మకూరు మండలాధ్యక్షుడుగా, సర్పంచ్‌గా వ్యవహరించారు. ఈనియోజకవర్గానికి చెందిన జి.సి.కొండయ్యఒకదపా, కొమ్మి లక్ష్మయ్యనాయుడు రెండుదపాలు, బొల్లినేని కృష్ణయ్యనాయుడు ఒకదపా, కంచర్ల శ్రీహరినాయుడు ఒకదపా ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. కాగా ఇదే నియోజకవర్గంలోని చేజర్ల మండలం మాముడూరుకు చెందిన విఠపు బాలసుబ్రహ్మణ్యం రెండవ దపా శాసనమండలిసభ్యులుగా గెలుపొంది కొనసాగుతున్నారు. ఈనియోజకవర్గానికి ఇంతటి ప్రాధాన్యత పదవులు లబించడం విశేషం కాగా ఇదే నియోజకవర్గంలోని సంగం మండలం పడమటిపాళెంకు చెందిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్గేయా వైసిపి తరపున పోటీచేసి రెండుదపాలు గెలుపొంది కొనసాగుతుండడం కూడా గమనార్హం. గత ఏడాది ఇక్కడ ఉప ఎన్నికలు జరిగి ఇదే నియోజకవర్గానికి చెందిన మేకపాటి విక్రమ్‌రెడ్డి ఎమ్మెల్యే కావడంతో ఆత్మకూరుకు అనాదిగా రాజకీయ ప్రాధాన్యత లభించిందని పలువురు చర్చి,ంచుకుంటుంటారు. మళ్ళీ సాధారణ ఎన్నికలు తరుముకొస్తుండడంతో ఈదపా ఎలాంటి ప్రాధాన్యత లభిస్తుందో అంటూ చర్చించుకుంటున్నారు.

# క్రీడాకారులకు వసతులు పరిశీలించిన కమిషనర్




**నెల్లూరు,మేజర్‌న్యూస్:** ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్ జిల్లా స్థాయి పోటీలకు విచ్చేసిన క్రీడాకారుల వసతులను నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., పరిశీలించారు. స్థానిక ఎసి సుబ్బారెడ్డి క్రీడా మైదానం సమీపంలోని ప్రయివేటు హొటళ్లలో క్రీడాకారులకు ఏర్పాటు చేసిన వసతులు, సౌకర్యాలను అధికారులతో కలిసి కమిషనర్ మంగళవారం పర్యవేక్షించారు. క్రీడాకారులకు అవసరమైన భోజనం, రవాణా, వైద్యం, రక్షణ తదితర అంశాలపై అన్ని ప్రభుత్వ విభాగాలను సమన్వయం చేసుకుంటూ టోర్నమెంటును జయప్రదం చేసేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ టి.పి.ఆర్.ఓ ప్రసాద్, శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదంపై ఎంఈవో విచారణ



**ఉదయగిరి మేజర్ న్యూస్.** స్థానిక ఉన్నత పాఠశాలలో సోమవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంపై మం గళవారం ఎంఈవో-2 టీ.శ్రీనివాసులు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో ప్రమాద ఘటనపై చర్చించారు. ప్రమాదానికి గురైన స్టోరూమ్ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ ఎవరో ఆకతాయిలు స్టోర్రూమ్ ముందు నిప్పు వెలిగించి లోపలి వేసి ఉంటారని, అందువల్లే మంటలు చెలరేగి గదిలో ఉన్న ప్లాస్టిక్ డ్రమ్ములు, ఇతరత్రా వస్తువులు దగ్ధమయ్యాయన్నారు. వాచ్మెన్ గమనించి యువకు లసహాయంతో మంటలను అదపు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాల కేశవులు సీఆర్ఎంటీ ఇనయితుల్లా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఎరువుల దుకాణాల తనిఖీ



**ఉదయగిరి మేజర్ న్యూస్.** పట్టణంలోని ఎరువుల దుకాణాలను మంగళవారం కావలి వ్యవసాయ సహాయ సంచాలకులు సీహెచ్ నాగరాజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని స్టాకు రిజిస్టర్, బిల్లుల పుస్తకాలు, ఎరువుల నిల్వలు, తూకాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా దు కాణాలను తనిఖీ చేస్తున్నామన్నారు. ఎరువులు, పురుగుముందులు కొనుగోలు చేసిన రైతులకు దుకాణదారుడు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలన్నారు. స్టాకు నిల్వల్లో తేడాలుంటే దుకాణాలపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట మండల వ్యవసాయాధికారి ఆంజనేయులనాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అసరా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**ఉదయగిరిమేజర్ న్యూస్.** పట్టణంలోని ఇరిగేషన్ శాఖ కార్యాలయ ఆవరణలో బుధవారం ఉదయం 10 గంటలకు. జరగనున్న ఉదయగిరి మండల ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వైఎస్సార్ క్రాంతిపథ. అధికారులు చేస్తున్న ఏర్పాట్లను మంగళవారం మండలవైఎస్సార్సీపీ కన్వీనర్ జి.ఓబుల్రెడ్డి పరిశీలించి సభను విజయవంతం చేయాలని సంబందిత అధికారులకు గతు సూచనలు, సలహాలు అందించారు. సభా ప్రాంగణం, స్టేజీ ఏర్పాటు, పరిసరాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఏర్పాట్లను పక్కాగా చేయాలన్నారు. ఆసరాచెక్కులపంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమస్వయకర్త మేకపాటి. రాజగోపాల్రెడ్డి, పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈకార్యక్రమంలో ఏపీఎం ఖాజారంతుల్లా, సీసీలు తది తరులున్నారు.

# వైయస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలు



**వింజమూరు మేజర్ న్యూస్** వైయస్సార్ ఆసరా 4వ విడత సంబరాలు కార్యక్రమాన్ని ఉదయగిరి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. తదుపరి మేకపాటిని సాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు

అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి పొదుపు మహిళలతో కలిసి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నుంచి జరిపారు 4 విడతలుగా ఆసరా పథకం ద్వారా నాలుగు కోట్ల 64 లక్షలు 54 90 మంది అక్క చెల్లెమ్మలకు రూపాయలు చెక్కులను మంగళవారం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పొదుపు సంఘాల మహిళలకు అందజేయడం జరిగిందని తెలియజేశారు. శ్రీనిధికి ఒక కోటి 65 లక్షలు 33 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద 271 స్వయం సహాయ సంఘాలకు 19 కోట్ల 46 లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పొదుపు మహిళా సంఘాలు 2019 ఏప్రిల్ నాటికి తీసుకున్న రుణాల మొత్తం నాలుగు విడతలుగా ప్రభుత్వమే తీర్చే విధంగా వైయస్సార్ ఆసరా పథకాన్ని చేపట్టారన్నారు. అందులో భాగంగా 4వ విడతలుగా ఆర్థిక సహాయం మంజూరుకు మంగళవారం శ్రీకారం చుట్టారన్నారు. ఇందులో భాగంగా వింజమూరు మండలానికి సంబంధించి 4వ సభ్యులకువారి పొదుపు ఖాతాల్లో జమ చేయడం జరిగిందనిపాత బకాయిలు అన్నీ కూడా వడ్డీతో సహా అందించడం వల్ల మహిళా సంఘాలు అన్ని ఆర్థికంగా బలోపేతమై వారు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఆయన తెలిపారుప్రతి ఒక్క మహిళ కూడా వారు పొదుపు చేసుకున్నందుకు ఆ సంఘాల ద్వారా మంచి రేటింగ్ కూడా జరిగి బ్యాంకు నుండి మరింత ఎక్కువగా రుణ సదుపాయం పొందే అవకాశం ఉందన్నారు. సంఘాలు నిర్వహించే యూనిట్లు అన్ని కూడా నిలదొక్కుకొని మరింత ఆదాయం చేకూరాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలో అన్ని మహిళా సంఘాలకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. 2014 ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు పొదుపు రుణాలను మాఫీ చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక పొదుపు మహిళలను మోసం చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీ మేరకు వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా పొదుపు సభ్యుల ఖాతాల్లో విడతల వారీగా నగదు జమచేస్తూ ఆదుకుంటున్నారని తెలిపారు. పొదుపు మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా వైఎస్సార్ చేయూత, సున్నావడ్డీ, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని వివరించారు. పొదుపు మహి ళలు ప్రభుత్వం అందజేస్తున్న నగదును ఉపాధికి వినియోగించుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం వైఎస్సార్ ఆసరా నమూనా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సాల్మన్ రోజ్ ఏ పి డి శేషారెడ్డి జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి రేవు నూరి శ్రీనివాసులు రెడ్డి సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ మద్దూరు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సర్పంచ్ నల్లగొండ సుజనా సొసైటీ చైర్మన్ మలిరెడ్డి విజయకుమార్ రెడ్డి రమేష్ రెడ్డి బండి కృష్ణారెడ్డి నల్లగొండ రాయుడు పోల్బోయిన వెంకటేశ్వర్లు నీలం సంజీవరెడ్డి దేగ వంశీ దాట్ల రమణారెడ్డి భోగిరెడ్డి వెంకటరమణారెడ్డి సూరం వినోద్ రెడ్డి ఆనంది శ్రీనివాసులు పల్లా ప్రసాదరెడ్డి పల్లా పురుషోత్తం గువ్వల కృష్ణారెడ్డి మద్దూరి చిన్ని కృష్ణారెడ్డి బయ్యపురెడ్డి విజయ్ కృష్ణారెడ్డి బండి కృష్ణారెడ్డి ఆర్ సుధాకర్ రెడ్డి రోడ్ల వెంగమ్మ గోపి షేక్ నజీర్ భాష వైయస్సార్ ఆసరా పథకం సూపర్వైజర్లు సిబ్బంది తదితరులున్నారు

# జై భారత్ నేషనల్ పార్టీకి ప్రజలు ఒక అవకాశం ఇవ్వండి-ముప్పాళ్ళ



**సీతారామపురం మేజర్ న్యూస్** జై భారత్ నేషనల్ పార్టీకి ప్రజలు ఒక అవకాశం ఇవ్వాలని ఉదయగిరి నియోజకవర్గం జై భారత్ నేషనల్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ముప్పాళ్ళ శ్రీ రామరాజు తెలిపారు. మంగళవారం నాడు మండల కేంద్రమైన సీతారామపురం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కుటుంబ పాలన ,వారసత్వ రాజకీయాల కు స్వస్తి పలికేందుకు గాను, అవినీతి రహిత పారదర్శక పాలన అందించేందుకుగాను రిటైర్డ్ ఐపీఎస్ అధికారి జెడి లక్ష్మీనారాయణ జై భారత్ నేషనల్ పార్టీని స్థాపించారని తెలిపారు. ప్రజలు ఓటుకు నోటు తీసుకునే రోజులు పోయి, ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేసి, మెరుగైన భారతావని నెలకొల్పే నాయకుల కోసం, తమ పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. నియోజకవర్గం లోని ఎనిమిది మండలాల్లో విస్తృతంగా పర్యటించి, మండల స్థాయిలో జై భారత్ నేషనల్ పార్టీని బలమైన శక్తిగా తయారు చేస్తానని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు జెడి లక్ష్మీనారాయణ ఆశయాలను, ఆలోచనలను, ప్రజల్లోకి తీసుకొని పోతారని తెలిపారు. రాజకీయ పార్టీల ఉచిత హామీలకు స్వస్తి పలికి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సుపరిపాలన అందించడమే తమ పార్టీ లక్ష్యమని తెలిపారు. తమ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోని కరపత్రాలు ద్వారా ప్రతి ఒక్కరికి చేర్చేలా చేస్తానని తెలిపారు. ప్రత్యేక హోదా కోసం నిరంతరం ప్రజల పక్షాన ఉండి పోరాడుతుందని తెలిపారు. తాను డిఎస్పి స్థాయిలో రిటైడ్ అయ్యి రాజకీయాల్లోకి వచ్చానని స్వార్థంగా ప్రజల సేవ చేస్తారని తెలిపారు. తన సొంత మండలం సీతారామపురం మండలం జయపురం గ్రామమని తన తల్లి పుట్టిన గడ్డ సీతారాంపురం మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గం ప్రజలు ఒక అవకాశం ఇస్తే ఉదయగిరి ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండి ప్రజాసేవలో ఉంటానని తెలిపారు. తనకు వచ్చే పెన్షన్ నిధులతో 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానని ఎన్నికలు ముగిసే వరకు ఒక శ్రామికుని వలె కాకి దుస్తుల్లో ప్రజల మధ్య ఉంటారని తెలిపారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో పలు దుకాణాల వద్ద కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం మండల జై భారత్ నేషనన్ పార్టీ గౌరవ అధ్యక్షులు ముప్పాళ్ళ రామరాజు, కొండమూరి శ్రీనివాస్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

**ఉదయగిరి మేజర్ న్యూస్.** పేదల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని ఉదయగిరిమండల వైఎస్సార్సి పి కన్వీనర్ గానుగపంట.. ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన మంగళవారం మండలంలోని తిరుమలాపు రం సచివాలయ పరిధి లోని గుడనరవ గ్రామంలో ఎంపి డివో డి.ఈశ్వరమ్మ అధ్యక్షతన రెండవ విడత జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ప్రభుత్వ వైద్యసేవలను చేరువ చేసేందుకు గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్షవైద్యశిబిరాలు నిర్వహి స్తున్నారన్నారు. ఈ శిబిరాలకు ప్రజా స్పందన బాగావుందన్నారు. వైద్యనిపుణులు శిబిరంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించిమందులు అందిస్తూ, అవసరమైనవారికి శస్త్రచికిత్సలకు సిఫార్సుచేసి ఉచితంగా చేస్తున్నారన్నారు. ఏప్రభుత్వంలో లేనివిదంగా ప్రభుత్వ వైద్యం జగనన్న పాలనలో గ్రామీణ ప్రజలకు అందుబాటులోకి వచ్చిందన్నారు. ఆరోగ్య సురక్షకార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం వేసుకుని



సంపూర్ణ ఆరోగ్యవంతులుగా వుండాలన్నారు. అనంతరం ఆయన రక్త, చక్కర, రక్తపోటు పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలోమండల వైద్యాధికారిణి ఎం.శివ కల్పనారెడ్డి, ఆరోగ్య బోధకులు కె.వెంకటసుబ్బయ్య,సిహెచ్వో శివకుమారి, కార్యదర్శి కరీముల్లా, నాయకులు మహ్మద్. ఖాజా, బి.వెంకటేశ్వర్లు, కె. సుబ్బా రెడ్డి, తదతరులు

# వైకాపా తిరుపతి జిల్లా యూత్ కార్యదర్శి గా రాయపు రవి నియామకం



వాకాడు మేజర్ న్యూస్తిరుపతి జిల్లా వైయస్సార్కాంగ్రెస్ పార్టీ యువత కార్యదర్శి గా వాకాడు మండలానికి చెందిన రాయపు రవి ని నియమిస్తూ వై కా పా తాడేపల్లి కార్యాలయంనుంచి ఆదేశాలు అందాయి. ఈ సందర్భంగా మంగళవారం రవి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తిరుపతి జిల్లా యూత్ సెక్రటరీ గా నన్ను నియమించినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, శాసన మండలి సభ్యులు,గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి అయిన మెరిగ మురళిధర్,తిరుపతి పార్లమెంటు సభ్యులు డాక్టర్ గురుమూర్తి,

వాకాడు మండల వైసీపీ పార్టీ ప్రెసిడెంట్ నేదురుమల్లి ఉదయ్ శేఖర్ రెడ్డి లకు తిరుపతి జిల్లా యూత్ వింగ్ ప్రెసిడెంట్ అజయ్ కి అలాగేనాకు సహకరించిన పార్టీ పెద్దలకు,ఆత్మీయులు,మిత్రులు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య



ఉదయగిరి మేజర్ న్యూస్.పట్టణంలోని అభినాష్ లాడ్జిలో ఓ యువకుడు ప్యాన్కు లుంగీతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొన్న సంఘటన మంగళవారం చోటుచేసుకొంది. వివరాల మేరకు అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలం కంబాలకుంట గ్రామానికి చెందిన సింగనమల వెంకటేష్ (23) చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోవడంతో ఉదయగిరి పట్టణం చాకల వీధిలో ఉండే తన అక్క సై దాపురం నాగమణి వద్ద ఉంటున్నాడు. గత ఐదేళ్లుగా మర్రిపాడు మండలం రామానాయుడుపల్లి గ్రామానికి చెందిన చీమలదిన్నె రమణయ్య అనే మేస్త్రి వెంట తెలంగాణ రాష్ట్రంలో బేల్దారి పనులకు వెళుతుండేవాడు. ఈ క్రమంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా మేస్త్రీతోపాటు ఉదయగిరికి వచ్చాడు. ఈనెల 14న రమణయ్య లాడ్జీలో ఓ గదిని అద్దెకు తీసుకొని తెలంగాణకు కూలీలను తీసుకెళ్లేందుకు గ్రామాల్లో తిరుగుతున్నాడు. గత నాలుగు రోజుల క్రితం తన అక్క ఇంటి నుంచి వెళ్లి పోయిన వెంకటేష్ ఈ రోజు మధ్యాహ్నం ఇంటికి వచ్చాడు. ఈ విషయం మేస్త్రీకి తెలపడంతో మరలా ఎక్కడికైనా వెళ్లిపోతాడేమోనని గ్రహించి మేస్త్రీ, నాగమణి కుమారుడు కలిసి, వెంకటేషన్ తీసుకొని లాడ్జి లో ఉంచి బయట తాళం వేసి టీ తాగేందుకు వెళ్లారు. తిరిగి వచ్చి తలుపు ఎంత కొట్టినా తీయకపోవడంతో అనుమానం వచ్చి కిటికీలో నుంచి చూడగా వెంకటేష్ ప్యాన్కు లుంగీతో ఉరి వేసుకొని ఉండడాన్ని గుర్తించారు. వెంటనే వారు పోలీసులకు సమాచారం అందించడంతో సీఐ వేల్పుల గిరిబాబు తన సిబ్బందితో లాడ్జీకి చేరు కొన్నారు. తలుపును ధ్వంసం చేసి మృతదేహాన్ని కిందకు దింపి వివరాలు నమోదు చేసుకొన్నారు. అనంతరం పోస్టుమార్థం నిమిత్తం మృతదేహాన్ని వైద్యశాలకు తరలించారు.

# ఘాట్రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని వినతి



ఉదయగిరి మేజర్ న్యూస్. అసంపూర్తిగా ఉన్న ఉదయగిరి–బండగానిపల్లి ఘాట్రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని మంగళవారం సీపీఎం నాయకులు కాకు వెంకటయ్య కొండకిందపల్లి గ్రామాల ప్రజలతో కలిసి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డిని మర్రిపాడు మండల బ్రాహ్మణపల్లిలోని తన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. అటవీ అనుమతులు లేక దశాబ్దాలుగా 3.2 కిలోమీటర్ల మేర నిలిచిన మాట్రోడ్డు నిర్మాణం వల్ల 16 గ్రామాల్లోని 18 వేల మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నేటికీ కొండకిం దపల్లి గ్రామాలకు వెళ్లేందుకు సరైన రోడ్డు మార్గం లేక ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికార లు స్పందించి మాట్రోడు నిర్మాణం పూర్తి చేసి ప్రజల కష్టాలు తీర్చాలని విన్నవించారు. స్పందించిన ఆయన త్వరలో రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు

# కోటలో సాధారణ సర్వసభ్య సమావేశం



కోట, మేజర్ న్యూస్ తిరుపతి జిల్లా కోట మండలం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దాసరి అంజమ్మ అధ్యక్షతన మంగళవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. ఈ సమావేశంలో గ్రామాలలో నెలకొన్న పలు సమస్యలు, అభివృద్ధిపై సర్పంచులు, ఎంపీటీసీలు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. సర్వసభ్య సమావేశానికి హాజరైన వివిధ శాఖ అధికారులును ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ తమ నివేదికను చదివి వినిపించారు. గత సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చిన పలు సమస్యలను ఇంకా పరిష్కారం కాలేదని .. అధికారులు పొంతన లేని సమాధానాలు ఇవ్వడంతో టిడిపి ఎంపీటీసీలు అసహనం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మారెళ్ళ భవాని ,తాసిల్దార్ పద్మావతి ,మండల విద్యాశాఖ అధికారి ధారా మస్తానయ్య, జడ్పిటిసి దాసరి కోటయ్య, వైస్ ఎంపీపీలు ఉప్పల శేషయ్య, సౌజన్య రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ కార్మికుల అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్య విరుద్ధం.

## సి.ఐ.టి.యు. నాయకులు ముకుంద.




నాయుడుపేట,(మేజర్ న్యూస్):జిల్లా కేంద్రమైన తిరుపతిలో అటవీ కార్మికుల్ని విధుల్లోకి తీసుకోవాలంటూ గత మూడు రోజుల నుంచి ఆమరణ నిరాహార దీక్షలు చేస్తున్న సిఐటియు జిల్లా కార్యదర్శి కందారం మురళి తో సహా 8 మందిని నిన్న రాత్రి అటవీ కార్మికుల నిరాహార దీక్షలను భగ్నం చేసి పోలీసులు అరెస్ట్ చేసి హాస్పిటల్ ఆసుపత్రికి తరలించడం సరైన పద్ధతి కాదని సిఐటియు జిల్లా నాయకులు శీవకవి ముకుంద విమర్శించారు. నాయుడుపేట పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో మంగళవారం నాడు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొలగించిన 150 మంది అటవీ కార్మికులను తక్షణం విధుల్లోకి తీసుకోవాలని టీటీడీ యాజమాన్యాన్ని కోరారు. అటవీ కార్మికుల పట్ల టిటిడి యాజమాన్యం సవతి తల్లి ప్రేమ వలకబోస్తుందని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం కార్మికుల హక్కులపై అణిచివేత ధోరణిని ప్రదర్శిస్తుందని ఇది సరైన కాదని ఆయన హితవు పలికారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక క్షేత్రంలో అటవి కార్మికుల పట్ల అనైతిక ధర్మ పాలన కొనసాగుతుందని ఆయన టీటీడీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టిటిడి పాలకమండలి స్పందించి తొలగించిన 150 మంది కార్మికుల్ని తక్షణం విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు చాపల వెంకటేశ్వర్లు, పిఎన్ఎం జిల్లా నాయకులు బి..గోపాలయ్య పలువురు కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వేరుశనగ ఉత్పత్తుల తయారీ విధానం గురించి మహిళలకు శిక్షణ



ముత్తుకూరు జనవరి 30 (మేజర్ న్యూస్)ఆదాని ఫౌండేషన్ మరియు కృషి విజ్ఞాన కేంద్రం వెంకటగిరి వారి ఆధ్వర్యంలో ఈరోజు కృష్ణపట్నం పోర్ట్ పరిసర గ్రామాలలోని మహిళా గ్రూప్ సభ్యులకు వెంకటగిరి లోని కృషి విజ్ఞాన కేంద్రం ఆఫీస్ నందు వేరుసెనగ విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ విధానం గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది.కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ విజయశ్రీ మహిళా గ్రూప్ సభ్యులకు వేరుసెనగ విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ మరియు వాటి ఉయోగాలు గురించి మహిళలకు వివరించారు.ఈ కార్యక్రమంలో అదానీ ఫౌండేషన్ అగ్రికల్చర్ కన్సల్టెంట్ డాక్టర్ సెల్వరజ్ సా గారు అగ్రికల్చర్ ఆఫీసర్ షేక్ షాహుల్ హమీద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# "ఆడుదాం ఆంధ్రా" పోటీలకు పటిష్టమైన ఏర్పాట్లు



**- కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్.,**

**నెల్లూరు,మేజర్‌న్యూస్:** రేపటినుంచి ప్రారంభమయ్యే ఆడుదాం ఆంధ్రా జిల్లా స్థాయి క్రీడా పోటీలకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని నగర పాలక సంస్థ అధికారులను కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయం కమిషనర్ ఛాంబర్ లో ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారంగా రేపటి నుండి జిల్లా స్థాయి పోటీలను ప్రారంభించి, మూడో తేదీ నాటికి ఫైనల్స్ ముగించనున్నామని, వివిధ విభాగాల్లో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేయాలని సూచించారు. క్రీడాకారులకు వసతి, భోజనం సదుపాయాలు ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేయాలన్నారు. 6 తేదీన విశాఖపట్నంలో జరిగే ఆడుదాం ఆంధ్ర క్రీడలకు జిల్లా స్థాయిలో విజేతలైన వారందరికీ రవాణా సౌకర్యం ఏర్పాటుచేసి అధికారుల నేతృత్వంలో విశాఖపట్నం వెళ్లిరావాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ శర్మద, జెడ్పీ సి.ఈ.ఓ చిరంజీవి, డి.ఆర్.డి.డి సాంబ శివరావు, డి.ఈ.ఓ గంగా భవాని, జిల్లా క్రీడా అధికారి యతిరాజ్, టి.పి.ఆర్.ఓ ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# మహాత్మునికి గాంధీకి నివాళులు అర్పించిన పసుపులేటి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా శివాజీ సెంటర్లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పసుపులేటి సుధాకర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ, దేశం కోసం ప్రాణ త్యాగాన్ని చేసిన జాతిపిత మహాత్మా గాంధీ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయులన్నారు.
గాంధీ ఆశయ సాధన కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్రం కోసం ఎందరో మహానుభావులు అసువులు బాసారని, అలాంటివారిని అందర్నీ స్మరించుకోవాలని, ముఖ్యంగా జాతిపిత మహాత్మా గాంధీ అహింస సిద్ధాంతాన్ని ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ఈ సందర్భంగా గాంధీజీ ని స్మరించుకుంటూ మౌనం పాటించారు.

# సక్షం ఆధ్వర్యంలో దివ్యాంగులకు బస్సుపాసుల పంపిణి.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలోదివ్యాంగుల కోసం పనిచేసే అఖిల భారత సంస్థ 'సక్షం ' ఆధ్వర్యంలో 30 మంది దివ్యాంగులు మరియు వారి సహాయకులకు ఆర్టీసీ రాయితీ బస్సుపాసులు పంపిణి చేసారు. బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో జరిగిన కార్యక్రమంలో డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు దివ్యాంగులకు బస్సుపాసులు అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ, సక్షం సంస్థ సేవలను ప్రశంసీంచారు. సక్షం సంస్థ అర్హత కలిగిన దివ్యాంగులను, వారి సహాయకులను గుర్తించి, బస్సుపాసులను ఇప్పించడమే కాక, ఆర్టీసీ బస్టాండ్ తో సహా పలు కార్యాలయాలలో దివ్యాంగుల కొరకు చక్రాలకుర్చీలు అందజేస్తున్నారని పేర్కొన్నారు. వారి సేవలను గమనించి, తమ డిపోలో తనతో సహా పలువురు అధికారులు, ఉద్యోగులు వారి సంస్థలో దివ్యాంగమిత్రలుగా సభ్యత్వం స్వీకరించామని పేర్కొన్నారు. మండలకేంద్రాలలో కూడా సక్షం సహకారంతో, శిబిరాలు నిర్వహించి బస్సుపాసులు అందజేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్



మేనేజర్ ( ట్రాఫిక్ ) కేవీఆర్ బాబు, సక్షం సంస్థ కావలి శాఖ ప్రతినిధులు నాగమణి, తిరుపతిస్వామి, రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి ఎన్ని కుట్రలు పన్నినా ఆంధ్ర ప్రజలు చంద్రబాబు వెంటే-మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా ఆంధ్ర రాష్ట్ర ప్రజలు అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబు నాయుడు వెంటే ఉంటారని సులూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలలో సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నాడు నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ నిలవలు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు చేయాలని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన బెయిల్ పిటిషన్ను ప్రాథమిక దశలోనే కొట్టివేయడం జరిగిందని, గత 11 సంవత్సరములుగా బెయిలు మీద ఉన్న జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడు బెయిలు రద్దు కోసం ప్రయత్నించడం హాస్యాస్పదంగా ఉందని ఆయన తెలిపారు. ప్రతిపక్ష నాయకుల మీద అక్రమ కేసులు బనాయిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, తట్ట, బుట్టా సద్దుకుని జగన్మోహన్ రెడ్డి కూడా సిద్ధంగా ఉండాలని ఆయన హితవు పలికారు. జగన్మోహన్ రెడ్డి చెత్త పరిపాలనతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం 13 లక్షల కోట్ల అప్పులు పోయిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. గత ఐదు సంవత్సరములుగా అరాచక పాలనతో అతలాకుతమైపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నారా చంద్రబాబు నాయుడు తన పరిపాలన దక్షతతో మళ్లీ అభివృద్ధి బాట పట్టిస్తారని ఆశతో ఆంధ్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం తో పాటు నాయకులు అవధానం సుధీర్, గోపాలకృష్ణ ,చలపతి, చెందేటి సుజాత, లక్ష్మి మొదలగువారు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన సిఐ.



**కావలి మేజర్ న్యూస్:** ఇటీవల కావలి రూరల్ బోగోలు దగదర్తి అల్లూరు మండలాల సిఐగా నియమితులైన నాగభూషణం మంగళవారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## టిడిపి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం ఇన్చార్జి మాలేపాటి సుబ్బరాయుడు ఆదేశం ఆదేశానుసారంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ, మహాత్మా గాంధీ పేరు చెప్తే ప్రజల లో ఒక దేశభక్తి కలుగుతుందని భారత దేశ స్వతంత్రంలో ఆయన పాత్ర చాలా కీలకమని అహింస మార్గంలోనే భారతదేశానికి స్వాతంత్రం తేవడంలో ఆయన చేసిన కృషి అమోఘమైనదని తెలిపారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎటువంటి పదవులు ఆశించకుండా నిస్వార్ధంగా ఉన్న వ్యక్తి అని ఆయన కొనియాడారు. అహింస మార్గంలోని బ్రిటిష్ వాడిని తరిమికొట్టి దేశాన్ని స్వతంత్రం తెచ్చిన మహానుభావుడు అని కొనియాడారు. కుల మత ప్రాంత వర్గ భేదాలు లేనటువంటి వ్యక్తి ఆయన ఆశయాలను తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అవలంబిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు షేక్ మస్తాన్ రైతు విభాగ నాయకులు శ్రీహరి నాయుడు పట్టణ పార్టీ ఇంచార్జ్ పోతుగంటి శ్రీకాంత్ ఎస్సీ సెల్ నాయకులు దేవకుమార్, కోట రమేష్ ,మాల్యాద్రి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో మంగళవారం మహాత్మా గాంధీ 76వ వర్ధంతి వేడుకలను కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి నాయకులు వైసిపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వైసిపి నాయకులు మాట్లాడుతూ, గాంధీజీ కలలు వైయస్సార్సీపీతోనే సాధ్యమవుతుందని వారు తెలిపారు. అలాగే స్వాతంత్రం కోసం అహింస మార్గంలోనే స్వాతంత్రాన్ని భారతదేశానికి తీసుకువచ్చిన వ్యక్తిని ఆయన చేసిన సేవలను కొనియాడారు. కుల మత ప్రాంతీయ వర్గ భేదాలు లేనటువంటి వ్యక్తి అని ఆయన ఆశయాలు ఎల్లప్పుడు వైసిపి పార్టీ అవలంబిస్తుందని తెలిపారు. ఆయన మార్గంలోనే నడుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు